TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 133 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.07.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## బీఆర్ఎస్‌కు గుదిబండ కేటీఆరే

నల్లగొండ :అమృత్ తెలంగాణ: "మీకు మంచి రోజులు కాదు కేసీఆర్.. కొడుకు, అల్లుడు ముంచే రోజులు వస్తాయి.. బీఆర్ఎస్‌కు అసలు గుదిబండ కేటీఆరే.. మీ పార్టీని బొంద పెట్టడానికి.. మీ కొడుకు చాలు.." అని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అభివృద్ధి లేక గోస పడ్డాం.. కనీసం రేషన్ కార్డులో పేరు మార్చుకోవడానికి కూడా అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థా పనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం 'ప్రజాపాలన ప్రజావిజయోత్సవ' సభలో ప్రసంగిం చారు. ఒకప్పుడు మంత్రులకు కూడా అపార్ట్‌మెంట్ ఇవ్వని కేసీఆర్ ఇటీవల తన ఫామ్‌హౌస్‌లో ఇద్దరు సర్పంచులు, నలుగురు వార్డు మెంబర్లతో సమావేశం కావడాన్ని చూస్తే బాధ వేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు అభివృద్ధి లేక గోస పడ్డామని, కనీసం రేషన్ కార్డులో పేరు కూడా చేర్చలేదని చెప్పారు. కానీ, తమ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్లలాంటివని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని సవాల్ విసిరారు.

పేదలకు ఇండ్లు ఇవ్వని కేసీఆర్ రూ.2వేల కోట్లతో 150 గదులతో గడీ మాత్రం కట్టుకున్నారని విమర్శించారు. వారి హయాంలో డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చిన చోట కేసీఆర్ ఓట్లు అడగాలి.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన దగ్గర తాము ఓట్లు అడుగుతాం.. అప్పుడు ప్రజలే తీర్పు చెబుతారన్నారు. ఆ పదేండ్లలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే 22 లక్షల ఇండ్లు ఇచ్చేవాళ్లమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని ప్రచారం చేశారని, అసలు ఉచిత కరెంటు పథకాన్ని తెచ్చింది తమ పార్టీ మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలోనేనని గుర్తు చేశారు. కేసీఆర్ ఇంట్లో మాత్రమే కరెంట్ లేదు.. ఫ్యూజు, స్టార్టర్ కట్ చేసి ప్రజలు అధికారం లాగేశారని ఎద్దేవా చేశారు. ప్రస్తుత 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఉపయోగపడుతోందన్నారు. ఎస్ఎల్‌బీసీ ఆగేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో నల్లగొండ జిల్లాపై కక్ష సాధింపు చర్యలతో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 10 కిలోమీటర్లు తవ్వలేని అసమర్థ పాలన బీఆర్ఎస్‌ది అని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు నాగార్జునసాగర్, శ్రీశైలం



ప్రాజెక్టుల్లో బండగట్టుకుని ఆత్మహత్య చేసుకున్నా ఎస్ఎల్‌బీసీ ఆగేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికీ 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని వివరించారు. ఐటీడీఏ, చెంచులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనంగా 25 వేల ఇండ్లు ఇవ్వడానికి ప్రత్యేకంగా జీవో తీసుకొచ్చామన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2004- 2014 వరకు లంబాడీ తండాలు, ఆదివాసీ గూడాల్లో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్టు చెప్పారు. దేవరకొండ నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాల ఇస్తామని, ఇందుకుగాను వెంటనే అంచనాలు రూపొందించి పంపించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బాలునాయక్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని, రానున్న పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేవిధంగా తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని మహిళలకు సీఎం విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్ 8, 9వ తేదీలలో మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాలను ప్రపంచానికి కండ్లకు కట్టినట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గిరిజనులు అత్యధికంగా ఉండే దేవరకొండ, అచ్చంపేట ప్రాంతాల్లో మద్దిమడుగును పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసుకుందామని అన్నారు. పెండ్లిపాకలతోపాటు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు, ఎస్ఎల్‌బీసీ, డిండిని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సభలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాలునాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, మధుసూదన్‌రెడ్డి, మందుల సామేలు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు.

ముందస్తులు అరెస్టులు

సీఎం పర్యటన నేపథ్యంలో చిట్యాలలో సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మేడి సుగణమ్మ ఉన్నారు. చింతపల్లి మండలంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు, బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, సి.కృష్ణను అరెస్టు చేశారు. నాగార్జునసాగర్‌లో బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్‌జీ, సభావత్ చంద్రమౌళినాయక్, గుజ్జుల కొండలు, చల్లా బ్రహ్మం, బీజేపీ నాయకులు కొమ్ము రాందాస్, గణేష్ తంగరాజును అరెస్టు చేశారు.

## ఎన్నికల ప్రలోభాలకు గురి కావొద్దు

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేయాలి.
రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయరాదు, రెచ్చిపోవద్దు, యువత భవిష్యత్తుపై దృష్టి సారించాలి.
ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి
ఎన్నికల ముగింపు తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు.
సోనాల, బోత్ మండలాలలో ఫ్లాగ్ మార్చ్ ల నిర్వహణ
సోనాల, కనుగుట్ట, కౌట - బి, ధన్నూర్ - బి,బోథ్ గ్రామాల ప్రజలకు ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం.
పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల లోపు నియమాలను పాటించాలి.
ఎన్నికలను వేలంపాట ద్వారా నిర్వహించడం చట్టరీత్యా నేరం.
శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగాలి.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రానున్న పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు సాయంత్రం బోథ్ మండలంలోని పలు సున్నితమైన గ్రామాలైన సోనాల, కనుగుట్ట, కౌట - బి, ధన్నూర్ - బి,బోథ్ గ్రామాలను సందర్శించిన జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ, ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఎవరి బలవంతం ఓటు పై ఉండకూడదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల నియమాలను పాటించాలి, ఓటు హక్కు వినియోగంలో ఎవరి ప్రోత్సలం ఉండకూడదని తెలిపారు. ఎన్నికలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయకూడదని, యువత రెచ్చిపోయి ఇలాంటి ఘటనలను చేయకూడదని తెలిపారు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులను పెట్టిన వారిపై పోలీసు చర్యలు తప్పవన్నారు. సోనాల,బోథ్ గ్రామాలలో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలలో పోలీసుల పట్ల విశ్వాసం, నమ్మకం పెంపొందించడం జరిగింది. ఎన్నికలను వేలంపాట ద్వారా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని, వీడీసీల జోక్యం ఎన్నికలలో ఉండకూడదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల వద్ద సూచించబడిన నియమాలను పాటించాలని తెలిపారు. గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని



తెలిపారు. ఎన్నికల సభలకు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల అనంతరం టపాకాయలు వెలిగించడం చేయకూడదని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలలో ఓటుకు మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అని, ఎక్కడైనా అక్రమ మద్యం పంచుతున్నట్లు సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా సమాచారం అందించాలి అని, డబ్బులకు, వస్తువులకు ఓటు హక్కు తో ప్రలోభ పడరాదు అని తెలిపారు. ఎన్నికలలో కేసులు నమోదు చేయబడిన తర్వాత యువత భవిష్యత్తు సక్రమంగా ఉండదని తెలిపారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని బైండవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామాల ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సై సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ అన్నదాత సుఖీభవ పురాతనమైన బరంపూర్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు పూజలు తలమడుగు మండలంలోని బరంపూర్ గుట్టపై గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సమేతంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు మాజీ మంత్రి జోగు రామన్న పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా భక్తులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రతీ శనివారం పురాతనమైన ఈ బరంపూర్ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని,

తాను మొక్కుకున్న సందర్భంగా ఈ శనివారం తనకు అన్నదానం నిర్వహించే అదృష్టాం కలిగిందన్నారు. ఈ ఆన్లైన్ కాలంలో సైతం ప్రజలు భక్తి మార్గంలో నడవడాన్ని చూసి సంతోషం కలిగిందన్నారు ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందన్న.







జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 06: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి స్థానిక తహశీల్దార్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఈ కార్యక్రమంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందన్న పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందన్న కాంగ్రెస్ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిబంధనలను గౌరవింప చేయబడే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందన్న ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటున్న కాంగ్రెస్ శ్రేణులు యావత్ సమాజం అందరూ కూడా అంబేద్కర్ నీ గౌరవించడం అంటే రాజ్యాంగాన్ని గౌరవించడం భారత పౌరులు ఎవరైనా కానీ ఆ రాజ్యాంగాన్ని గౌరవించ బడ్డప్పుడు మాత్రమే మనం డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని గౌరవించినట్టు భావించాల్సి ఉ ంటుంది,ప్రపంచంలో భారతదేశం అగ్ర దేశంగా పరిణింపిస్తుంది అంటే బాబా సాహెబ్ అంబేద్కర్,అందించినటువంటి భారత రాజ్యాంగం ఫలితమే అని చెప్పక తప్పదు,భారతదేశంలో మనం అనుభవించే ఫలాలు అవి ఏవైనా అవన్నీ కూడా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆనాడు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానానికి అనుగుణంగా రాజ్యాంగంలో పొందుపరచడం మన అదృష్టం విద్య వైద్యం మన రాజ్యాంగం కల్పించబడినటువంటి హక్కు విద్య వైద్యంతో పాటుగా సామాజిక న్యాయం కూడా ప్రధానం సమాజంలో వెనుకబాటు తనానికి గురవుతున్నటువంటి యొక్క దళితులు గిరిజనులు అల్ప సంఖ్యాక వర్గాలు బలహీనవర్గాలు అందరికీ కూడా వారికి సామాజిక న్యాయం కల్పింపచేయబడే దిశగా ప్రత్యేకమైన రిజర్వేషన్ సౌకర్యాలు కల్పింప చేయబడే విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ దూర దృష్టితో పొందుపరచడంతోనే ఆ ఫలాలు అన్ని కూడా మనం పొందగలుగుతున్నాం

బిఆర్ అంబేద్కర్ యొక్క ఆలోచనలు గౌరవింప చేయబడే విధంగా మనందరం కూడా ప్రతిజ్ఞ తీసుకోవాలని సూచన,ఈ ప్రతిజ్ఞ మనం నిలబెట్టుకో గలగడం బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల మనకున్న గౌరవానికి చిహ్నంగా భావించాలి అన్నారు,కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడో విడతలో 27,277 నామినేషన్లు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మూడో విడతలో 4,158 సర్పంచ్ స్థానాలకు 27,277 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. 36,442 వార్డు స్థానాలకు 89,603 మంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో 1,192 సర్పంచ్ నామినేషన్లు దాఖలయ్యాయని చెప్పారు. ఉపసంహరణకు గడువు ఈ నెల 9 వరకు ఉంది. మూడో విడత ఎన్నికలు 17న జరగనున్నాయి.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.






సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం మామడ మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. శిక్షకులు అందిస్తున్న శిక్షణ సరళిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో పిఓ ల పాత్ర కీలకమని తెలిపారు. మండలాలవారిగా పీఓలకు, ఎపిఓ లకు ఎన్నికల విధులపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు. పిఓ లు బాధ్యతాయుతంగా తమ విధులు పూర్తిచేయాలన్నారు. పీఓలకు ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. అధికారులకు సమయపాలన, క్రమశిక్షణ అత్యంత కీలకమని చెప్పారు. ఎన్నికల విధులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో, ఖచ్చితత్వంతో నిర్వర్తించాలని వివరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి అధికారులకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా పైఅధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులపై పీఓలకు పలు ప్రశ్నలు అడిగారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు అధికారులు జవాబులు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు కలగకూడదు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ల అప్పీళ్లకు సంబంధించి వివరాలను, మూడు దశల్లో కలిపి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు దాఖలైన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు సమాచారం అందివ్వడంలో తోడ్పాటు అందించాలన్నారు. ఎన్నికల కేంద్రాలకు చేరుకోవడానికి అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు అందరికీ గుర్తింపు కార్డులను ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈవో శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఉపసంహరణ, ప్రచురణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అభ్యర్థుల ఉపసంహరణ, ప్రచురణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రెండవ, మూడవ విడత మండలాల గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ -1 అధికారులకు, సిబ్బందికి శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత మండలాల గ్రామపంచాయితీ ఎన్నికలలో ఈ రోజు అభ్యర్థుల ఉపసంహరణకు చివరి రోజు అయినందున పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ నేపథ్యంలో తగు జాగ్రత్తలు వహించాలని స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా మూడవ విడత పంచాయితీ ఎన్నికల స్క్రూటినీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ఏమైనా సందేహాలు ఉంటె రిటర్నింగ్ అధికారికి అందించిన సమాచార పుస్తకం ద్వారా మాస్టర్ ట్రైనర్, అధికారులకు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పుస్తకంలోని పంచాయితీ రాజ్ చట్టం నిబంధనను అనుసరించాలని ఎన్నికల ప్రక్రియ నిర్వహణ చేపట్టాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డీఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, రిటర్నింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, తహసిల్దార్లు, ఎంపిఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎంసీసీ కొనసాగుతుంది జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతుండడంతో, చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ఒక గ్రామంలో పోలింగ్ పూర్తయిందని మాత్రమే ఎంసీసీ ఎత్తివేయబడదని, సర్పంచ్, ఉపసర్పంచ్ వంటి పరోక్ష ఎన్నికలు పూర్తిగా ముగిసే వరకు ఎంసీసీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికైన సభ్యులకు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని, విజయోత్సవ ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, ప్రకటనలు, అభివృద్ధి హామీలు వంటి చర్యలను తక్షణమే నిరోధించాలని సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ ర్యాలీలు, కార్యక్రమాలు, అభివృద్ధి ప్రకటనలు స్పష్టమైన ఎంసీసీ ఉల్లంఘనేనని కలెక్టర్ గుర్తుచేశారు. జిల్లాలో శాంతియుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అధికారులు సమన్వయం చేసుకొని ఎన్నికలు సమర్థవంతంగా ప్రశాంతవాతారణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అధికారులు సమన్వయం చేసుకొని ఎన్నికలు సమర్థవంతంగా ప్రశాంతవాతారణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో మూడు విడతల గ్రామపంచాయితీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకులు, జోనల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఎన్నికల సూక్ష్మ పరిశీలకులులకు ఒక గ్రామ పంచాయతీ కేటాయించడం జరుగుతుందని, ఆ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించి పరిశీలన చేయవలసి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క మైక్రో అబ్జర్వర్ 28 కాలం ప్రొఫార్మా ను విధిగా నింపాలని, పోల్ డే రోజు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలన్నారు. ఎలక్షన్ నిర్వహణ ను పూర్తి అవగాహన చేసుకుని జరిగె ప్రతి అంశాన్ని నమోదు చేసి ఎన్నికల సాధారణ పరిశీలకులకు పంపించవలసి ఉంటుందని సూచించారు. పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఎన్నిక ప్రక్రియ పూర్తయి రిసెప్షన్ సెంటర్ కు వెళ్లేంతవరకు విధులు నిర్వహించవలసి ఉంటుందని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి రోడ్ల మరమ్మత్తులను పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జోనల్ అధికారులకు 9 నుండి 10 పోలింగ్ కేంద్రాలు కేటాయించడం జరుగుతుందని, తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమలు జరిగేలా చూడాలన్నారు. ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలతో సమన్వయము చేసుకుంటూ, పోటీ చేసే అభ్యర్థులను కలిసి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. వీటితో పాటు ఫోటో ఓటర్ స్లిప్ ల పంపిణీ నిర్వహణ, పోటీ అభ్యర్థులు ఖర్చుల వివరాలు సంబంధిత అధికారులకు పంపే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం మహిళల్లో పెరగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.







సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మహిళలపై హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న అంతర్జాతీయ ప్రచారోద్యమం నేపథ్యంలో, సఖి కేంద్రం, జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలపై హింస నిర్మూలన కోసం సమాజమంతా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబం నుంచి కార్యాలయం వరకు ప్రతి స్థాయిలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వంతో పాటు సమాజ పౌరుల బాధ్యత అని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాలు కేవలం రూపచిత్రాలుగా కాకుండా, ప్రతి ఒక్కరి ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చే దిశగా సాగాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులై తమ హక్కులపై అవగాహన పెంచుకున్నప్పుడే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరంపై వెంటనే సహాయం పొందేందుకు సఖి కేంద్రం, మహిళా హెల్ప్‌లైన్ 181 వంటి సేవలను వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాలికలు వివిధ హోదాల్లో మహిళలు నిర్వర్తించే బాధ్యతలను ప్రతిబింబించే ప్రదర్శనలు అందించారు. కోలాం ఆశ్రమోన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు మహిళలు ఎదుర్కొనే సవాళ్లు, వాటిని అధిగమించే ధైర్యాన్ని నాటిక రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సలోని, డీడబ్ల్యూఓ మిల్కా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్నాల నాగేశ్, సీడబ్ల్యూసీ ఛైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అత్తింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య



దుబ్బాక అమృత్ తెలంగాణ: అత్తింటి వేధింపులు తాళలేక ఓ గృహిణి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని తిమ్మాపూర్ లో శనివారం ఉదయం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ హెచ్ఓ కే. కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన పెద్దోళ్ల సుష్మ (32) శ్రీకాంత్ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ ఇద్దరు కుమారులు, తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నారు. కొంతకాలంగా భర్త, అత్త,మామల నుంచి పలు రకాలుగా వేధింపులు ఎక్కువైనట్లు సుష్మ తన తల్లిదండ్రుల వద్ద తరచూ వాపోయేది. శనివారం ఉదయం ఎవరు లేని సమయంలో తిమ్మాపూర్ లోని భర్త ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు సుష్మ పుట్టింటి వారికి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుమార్తె మృతికి అల్లుడు శ్రీకాంత్, అత్త ఎల్లవ్వ, మామ బాబు లపై అనుమానం ఉందంటూ మృతురాలి తల్లి ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సామాజిక న్యాయం, సమానత్వానికి అంబేద్కర్ పునాదులు వేశారు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయ నేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి, విగ్రహానికి అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాదులు వేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఇండియన్ కాన్స్టిట్యూషన్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా, వివిధ ఉన్నత పదవుల్లో ఉన్నప్పుడు దేశ నిర్మాణానికి క్రాంతిదాయక మార్గదర్శకాలు చూపించారన్నారు. ఆర్టికల్ 14 ద్వారా సమానత్వ హక్కు, స్వేచ్ఛ, న్యాయం అందరికీ చేరేలా చేసిన అంబేద్కర్ సేవలు అపారమని కలెక్టర్ పేర్కొన్నారు. దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు ఇచ్చిన చారిత్రాత్మక నిర్ణయం ఆయనదేనని, భారత రాజ్యాంగం నేడు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలవడం కూడా అంబేద్కర్ దూరదృష్టి కారణంగానే జరిగిందన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతికి రాజ్యాంగ మార్గాన్ని నిజాయితీగా అనుసరించాల్సిన అవసరం ఉందని, జిల్లాను అభివృద్ధి దిశగా అందరూ కలిసి ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఈడి మనోహర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.

### మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 06: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు.శనివారం మెట్ పల్లి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరంమెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు.ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయి అన్నారు.ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు.

## బి జె పి ఆధ్వర్యం లోఘనంగా అంబేద్కర్ వర్ధంతివేడుకలు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 06: బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు. మరియు బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ మెట్పల్లి పట్టణంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల లు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచయిత అని ఒక కులానికి ఒక మతానికి కాకుండా అందరు సమానంగా ఉండాలని రాజ్యాం గం రాయడం జరిగింది. తన బాల్య జీవితంలో అనేక కష్టాలు పడి. వీధిలైట్ల కింద చదువుకోవడం జరిగింది. మన భారతదేశాన్ని మార్చిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఈ ఘనత దక్కింది తన ఆశయాలను కొనసాగిం చాలని బోడ్ల రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, గుంటుక సదాశివం ,మద్దెలలావణ్య. పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు..



ముధోల్ : అమృత్ తెలంగాణ: మండలంలోని తరోడ లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ఎన్నికల పరిశీ లకులు ఆయేషా మస్రత్ ఖానం ఆకస్మిక తనిఖీ చేశారు . శనివారం రోజున నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగడంతో ఈ సందర్భంగా క్లస్టర్ లోని ఆర్వో ఏఆర్వోలకు సంబందిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే ఆన్లైన్లో సంబంధిత నామినేషన్ దారుల పేర్లను పొందుపరిచారా ఎలా జరుగుతున్నాయని విషయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రతిది క్షుణ్ణంగా పరిశీలించారు.వీరి వెంట ఎంపీడీవో లవకుమార్,ఎంపీవో శివకుమార్ సూపర్డెంట్ అశోక్ తో పాటు ఎన్నికల సిబ్బంది తదితరులున్నారుశనివారం రోజున నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగడంతో ఈ సందర్భంగా క్లస్టర్ లోని ఆర్వో ఏఆర్వోలకు సంబందిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే ఆన్లైన్లో సంబంధిత నామినేషన్ దారుల పేర్లను పొందుపరిచారా ఎలా జరుగుతున్నాయని విషయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రతిది క్షుణ్ణంగా పరిశీలించారు.వీరి వెంట ఎంపీడీవో లవకుమార్,ఎంపీవో శివకుమార్ సూపర్డెంట్ అశోక్ తో పాటు ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

## డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఘనంగా నివాళులు అర్పించారు.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 06: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అంబేద్కర్ గారు కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహానుభావుడు. అణగారిన వర్గాలకు, పేదలకు, బలహీన వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు రావాలంటే సమాజం ఎలా ముందుకు సాగాలన్న దానిపై అద్భుత దారిని చూపిన దార్శనికుడని. తెలంగాణలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణము అంబేద్కర్ ఆలోచనలు,ఆయన చూపిన మార్గం యువతలో స్ఫూర్తిని నింపడం మనందరి బాధ్యతఅని. న్యాయం సమానత్వం స్వేచ్ఛ సోదరభావం. ఆయన ప్రమాణించిన ఈ విలువలు నేటికీ మార్గదర్శమని. అంబేద్కర్ గారి సిద్ధాంతాలే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని, పేదల కోసం పల్లె ప్రజల కోసం విద్యావంతమైన సమాజం కోసం ప్రతి రోజు కట్టుబడి పనిచేస్తామని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొనిఅంబేద్కర్ తత్వాన్ని స్మరించుకున్నారు.

## వెంపేట లో అంబెడ్కర్..వర్ధంతి వేడుకలు



అమృత్ తెలంగాణ మెట్పల్లి రూరల్ డిసెంబర్ 6:ఈ రోజు వెంపేట్ బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బ్లాక కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు

## అందకళాకారుని కి ఆర్థిక సహాయం అందజేసిన శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 6 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామం లోని శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు అంద కళాకారుడు గాయకుడైన అయిలాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి చిన్నారులు తలోకొంత వారికి తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి ఉదారథచాటుకున్నారు ఆ గాయకుడు మాట్లాడుతూ చిన్నారుల ఆర్థిక సహాయానికి మురిసిపోయి వారిని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని అభినందించాడు. ఇంత చిన్న వయసులో చిన్నారులకు సేవా ,క్రమశిక్షణ విద్యను అందిస్తున్న శాంతినికేతన్ స్కూల్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని వ్యయ పరిశీలకులు ఎల్. విజయ అభ్యర్థులకు సూచించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ఆమె మాట్లాడుతూ, పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించి తప్పనిసరిగా వారి వ్యాయాలను తెలియజేయాలని తెలిపారు. సహాయ వ్యయ పరిశీలకులకు రోజువారిగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలని చెప్పారు. లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి అభ్యర్థులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి అనుమతులు పొందాలి : తాసిల్దార్ శ్రీకాంత్




: తాసిల్దార్ శ్రీకాంత్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 6 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలములోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శ్రీకాంత్, ఎస్సై గణేష్, సంయుక్తంగా పరిశీలించారు సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి పోలింగ్ రోజున వాహనాల వినియోగానికి, వాహన లౌడ్ స్పీకర్ల అనుమతులకై తహసీల్దార్ సర్పంచ్ అభ్యర్థులకు ఒక ప్రకటనను విడుదల చేశారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థులు తమ ప్రచారానికి ఒక వాహనాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అట్టి అభ్యర్థులు ప్రచారానికి వినియోగించేందుకు ప్రతిపాదించిన వాహనాల వివరాలను తహసిల్దారుకు ముందుగా తెలియజేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపయోగించే లౌడ్ స్పీకర్ల అనుమతికి సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసినట్లయితే వాహన పర్మిట్ తో పాటు లౌడ్ స్పీకర్ వినియోగానికి అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు ఒక వాహనాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ రోజున ఇతర వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదన్నారు. వారి వెంట ఆర్ ఐ నవతా జ్యోతి, సంబంధిత జీపీఓ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత భారత్ సాధ్యం:..... బాల్ వివాహ ముక్త భారత్ మొదటి వార్షికోత్సవం.....

నిర్మల్ జిల్లా డిసెంబర్ 6 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో 100 రోజుల ప్రచారానికి విజన్ సంస్థ మద్దతు భారతదేశాన్ని 2030 నాటికి పూర్తిగా బాల్యవివాహ రహిత దేశంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అపూర్వ చర్యలను పురస్కరించుకుని, నిర్మల్ జిల్లా బాల్ వివాహ ముక్త్ భారత్ మొదటి వార్షికోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించింది. నిర్మల్ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కోసం విస్తృతంగా పనిచేస్తున్న విజన్ ఎన్జీఓ జిల్లా స్థాయి అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ ప్రారంభించిన 100 డేస్ ఇంటెన్సివ్ అవేర్నెస్ క్యాంపెయిన్ను ఘనవిజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేసింది. న్యూఢిల్లీలో కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి, చేతుల మీదుగా ప్రారంభమైన ఈ 100 రోజుల ప్రణాళిక, బాల్యవివాహాలకు దారితీసే మొత్తం సామాజిక వ్యవస్థపై ప్రభావం చూపే విధంగా లక్ష్యితంగా రూపొందించబడింది. స్పష్టమైన విధానాలు, నిరంతర చర్యలు, గ్రామస్థాయిలో జరిగే కృషితో భారత్ బాల్యవివాహ నిర్మూలనలో ముందంజలో ఉ ందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల పేర్కొన్నారు. భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు నోటిఫికేషన్లు జారీ చేసి, ఈ 100 రోజుల ప్రచారం ద్వారా పూర్తి స్థాయిలో ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించింది. దీనికి స్పందించిన తెలంగాణ ప్రభుత్వం, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివద్ధి శాఖ, పాఠశాల విద్యా శాఖ, ఉన్నత విద్యాశాఖల ఫీల్డ్ అధికారులంతా సక్రియంగా

పాల్గొనాలని ఆదేశాలు ఇచ్చింది. నిర్మల్ జిల్లా పరిపాలన మరియు రాష్ట్ర ప్రభుత్వ చర్యలను అభినందిస్తూ, శరత్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, విజన్ ఎన్జీఓ, ఇలా తెలిపారు:"మన జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కోసం పరిపాలన చురుకుగా చర్యలు తీసుకుంటోంది. అని తెలిపారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...



: నర్సాపూర్ జి



గ్రామ ప్రజలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 6 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంతో పాటు



కుస్లీ లో

మండలంలోని కుస్లి గొల్లమాడ రాంపూర్ మండలంలోని అన్ని అన్ని గ్రామాల్లో శనివారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క 69వ వర్ధంతినీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు భూమన్న, మధు, కమలాకర్, ప్రకాష్, గంగారాం, దత్తురాం, నరేందర్, రాజేందర్ ప్రవీణ్ పటేల్, గణేష్ పటేల్, లు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి : అమృత్ తెలంగాణ: వనపర్తి మండలం కాశీం నగర్ నాగమ్మ తండా, నాగమ్మ తండాలకు ఎర్రగట్టు తండాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కంట్రోల్ అని కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. నాగమ్మ తండకు చెందిన మూడవత్ భాగ్యమ్మ, తోపాటు పలువురు యువకులు చేరారు. ఎర్రగట్టు తండాకు చెందిన 40 మంది బి.ఆర్.ఎస్ నాయకులు ఎం గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవల్లి రాములు, గ్రామ అధ్యక్షుడు బాలు నాయక్, శేఖర్, మార్కెట్ డైరెక్టర్ గోపాల్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రంగదాసు, కురుమూర్తి ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు మల్లేష్ బాబు వెంకటేష్ యాదగిరి తిరుపతి శంకర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## : ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.......
## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి...



బైంసా అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 6 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న గౌరవనీయులు దివంగత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, వర్ధంతి వేడుకల సందర్భంగా వారికి నివాళులు అర్పించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటిల్, వైస్ చైర్మన్ ఎండీ. ఫరూక్ అహ్మద్, మార్కెట్ డైరెక్టర్లు భూమన్న, బాలాజీ మరియు సీనియర్ నాయకులు హైమద్ ఉన్నారు

## బంటుపేట యువసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..







అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 06: బంటుపేట యువసేన ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బంటుపేట కాలని లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలు గౌరవంగా జీవిస్తున్నారన్నారు. బడుగులు రాజ్యాధికారం చేపట్టినప్పుడే ఆయన ఆలోచనలు అమలైనట్లని బడుగుల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ మాలల ఐక్యత సంఘం ప్రధాన కార్యదర్శి బిట్లుగు కార్తీక్,బంటుపేట నాయకులు కారం నరేష్,గుమ్మడి విక్రమ్, కారం రాజేందర్, బొల్లుమల సుమన్,కంబ అశోక్, సొగల మల్లేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి....
## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా డిసెంబర్ 6 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ గారి విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్ తో పాటు పట్టణ మండల నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి ఎఐసిసి ఇంచార్జ్ నుండి పిలుపు..త్వరలోనే పార్టీలో, పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ భరోసా..

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్ గారి పిలుపుమేరకు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలు, అభివృద్ధి పై పలు అంశాలపై చర్చించిన అనంతరం మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ప్రజా సమస్యలపై పోరడుతూ పార్టీకోసం పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డి కి పార్టీలో సమూచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం మరింత కృషిచేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు



# సిబ్బందితో సరి సమానంగా విధులు నిర్వర్తించే వ్యవస్థ హోమ్ గార్డ్ వ్యవస్థ.

జిల్లా హోంగార్డు సిబ్బంది 63వ హోంగార్డు రైజింగ్ డే శుభాకాంక్షలు.
ఘనంగా హోంగార్డు రైజింగ్ డే వేడుకల నిర్వహణ.
మూడు ప్లాట్టోన్లతో హోంగార్డు రైసింగ్ డే పరేడ్ నిర్వహించిన జిల్లా హోంగార్డు బృందం.
జిల్లాలో మొట్టమొదటిసారిగా హోంగార్డులకు "ఆరోగ్య భద్రత" కార్డుల కేటాయింపు.
ఈ సంవత్సరం దినసరి వేతనం 920 నుండి 1000 కి పెంచిన ప్రభుత్వం.
నూతనంగా హోంగార్డు సిబ్బందికి ఐదు లక్షల ప్రమాద బీమా .
సిబ్బంది ఆరోగ్య భీమా, పదవీ విరమణ భీమా, మ్యూచువల్ ఫండ్స్ చేయడం ఉత్తమం.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లా పోలీస్ సిబ్బందితో సరి సమానంగా విధులు నిర్వర్తిస్తూన్న హోంగార్డు సిబ్బందికి 63వ హోంగార్డు రైజింగ్ డే శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు హోంగార్డు భూమన్న పరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ మహిళా సిబ్బందితో కూడిన మూడు ప్లాటూన్ లతో జిల్లా హోంగార్డు బృందం అద్భుతమైన పరేడ్ నిర్వహించి, జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని అందజేశారు.

నిజానికి ఈ హోంగార్డులు స్వతంత్ర భారతదేశంలో స్వచ్ఛంద సంస్థగా 1946 డిసెంబర్ 6వ తేదీన భారత ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీని హోంగార్డు రైజింగ్ డే గా నిర్వహించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సివిల్ పోలీసు సిబ్బందితో కానిస్టేబుల్స్ తో సరి సమానంగా విధులు నిర్వహిస్తూ తనదైన ప్రతిభ చాటుతూ, జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలలో తన వంతు పాత్ర పోషిస్తున్న హోంగార్డు సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. జిల్లా హోంగార్డు సిబ్బంది ప్రతి పోలీస్ స్టేషన్ నందు, బందోబస్తు నందు, కార్యాలయం నందు, ఉత్తమమైన ప్రతిభ కనబరిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం హోంగార్డు సిబ్బందికి దినసరి వేతనం రూ 920 నుండి 1000 రూపాయలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా జిల్లా పోలీసు హోంగార్డు చరిత్రలో మొట్టమొదటిసారిగా జిల్లా హోంగార్డు సిబ్బందికి ఆరోగ్య భద్రత కార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్డుల ద్వారా స్థానికంగా ఉన్న ఆదిలాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో ప్రతి ఆసుపత్రి నందు ఉచితంగా కన్సల్టేషన్ ఇవ్వబడుతుందని, ఇన్ పేషంట్ అయిన సిబ్బందికి టెస్టుల నందు, బిల్లు నందు రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు.

ఈ సంవత్సరం నూతనంగా ప్రమాద బీమా ప్రభుత్వం ద్వారా ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

శాలరీ ప్యాకేజీ ద్వారా ప్రైవేటు బ్యాంకు సహకారంతో రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు ఉద్యోగి మరణిస్తే 30 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.

హోంగార్డు సిబ్బంది ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ పథకాలు మరియు మ్యూచువల్ ఫండ్స్ లాంటి సేవింగ్స్ పథకాలలో చేరాలని సూచించారు.

సిబ్బంది విధులలో చురుకుతనం కనపరచిన ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన 16 మంది హోంగార్డ్ పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విధులను ఎలాంటి గాంజాయి, గుడుంబా, లాంటి వాటిపై సమాచారం అందించిన, ప్రమాదంలో ఉన్న వ్యక్తులను కాపాడిన సందర్భాలలో వారిని కాపాడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వస్తే నగదు రివార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

హోంగార్డు సిబ్బంది ప్రతి ఒక్కరికి చలికాలంలో ఉపయోగకరంగా ఉండే ఉలెన్ జాకెట్స్, వర్షాకాలంలో వినియోగించే రైన్ కోర్సును అందజేయడం జరిగిందని తెలిపారు.

రైసింగ్ డే సందర్భంగా సిబ్బంది నిర్వహించిన అద్భుతమైన పరేడ్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని, విధులలో నిర్లక్ష్యం పనికిరాదని, నీతి నిజాయితీలతో విధుల నిర్వహణ చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి ,ఎల్ శ్రీకాంత్ హోంగార్డ్ ఆర్ ఐ ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు రాకేష్, గబ్బర్ సింగ్, ఆశన్న, హోంగార్డు సిబ్బంది సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం: ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి :అమృత్ తెలంగాణ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన గడువును సద్వినియోగం చేసుకోండి



వనపర్తి : అమృత్ తెలంగాణ: రబీ 2024-25 సీజన్ కు సంబంధించి ప్రభుత్వం నుంచి ధాన్యం పొందిన బాయిల్డ్ రైస్ మిల్లర్లు సీఎంఆర్( కస్టమ్ మిల్లింగ్ రైస్) సమర్పించేందుకు పెంచిన గడువును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ కు సంబంధించి సీఎంఆర్( కస్టమ్ మిల్లింగ్ రైస్) సమర్పించేందుకు ప్రభుత్వం మూడు నెలలు గడువు పొడిగించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మిల్లర్లు నిర్ణయిత గడువులోగా సీఎంఆర్ ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. అదేవిధంగా రబీ 2024- 25 సీజన్ కు సంబంధించి జిల్లాలోని వివిధ గోడౌన్లలో ఉన్న 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన సీఎంఆర్ కూడా నిర్నిత గడువులోగా మిల్లింగ్ చేసి అప్పగించాల్సి ఉంటుందని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com